

## వారణాసి లో జరిగే చండీ యుగం కు వెళ్లిన వేద పాఠశాల విద్యార్థులు

**వైరా, జులై 10 ( ప్రజా జ్యోతి ):** శ్రీ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు సందర్భంగా వారణాసి మహాక్షేత్రంలో సహస్ర చండి సహితి అతిరుద్ర నవగ్రహ లక్ష్మీ గణపతి మహామృత్యుంజయ సందర్భంగా వైరా లోని వేద పాఠశాల విద్యార్థులు బుధవారం వారణాసి వెళ్తున్న సందర్భంగా వైరా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా యొక్క ప్రాముఖ్యతను వేద పాఠశాల విద్యార్థులు వారణాసిలో జరిగే త్యాగంలో చాటి చెప్పాలని వేద పండితులు దీవెనలు భక్తులకు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరావు , ట్రెజరర్ మరికంటి రాజగోపాల్, చింతోజు నాగేశ్వరావు, కొల్లా రాంబాబు రాము తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

**ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను నాటాలి**

**పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు**

**తిరుమలాయపాలెం, జూలై 10, ప్రజా జ్యోతి :** మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి పకృతిని కాపాడుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు తెలిపారు బుధవారం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కళాశాల అధ్యాపకులు మొక్కలను నాటారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేది చెట్లు అని చెట్లే మానవాళికి ప్రాణవాయువును అందిస్తాయన్నారు ప్రతి విద్యార్థి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు పల్లెల్లో గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవని వాటి ద్వారా చల్లని నీడ ఇచ్చేదని అలాంటి వృక్షాలు కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలంటే స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ఇప్పటి నుండే మొక్కలు నాటాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు విద్యార్థులు కూడా తమ గృహ సముదాయాల్లో మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ కే రామయ్య, అధ్యాపకులు ఎం శ్రీనివాసరావు, జీకే చంద్రమౌళి, విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి సహకరించండి

**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి వినతిపత్రం**



**వైరా, జులై 10 ( ప్రజా జ్యోతి):** వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి సహకరించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్రాందాస్ నాయక్‌కి వినతిపత్రం సమర్పించినట్లు వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం సత్యనారాయణ తెలిపారు. 1977 సంవత్సరంలో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో నిర్మించిన తరగతి గదులు ప్రస్తుతం శిథిలావస్థ చేరుకున్నాయని, ప్రస్తుతం 15 శాశ్వత తరగతి గదులు అవసరం ఉన్నదని తెలిపారు. వైరా చుట్టుపక్కల పదో తరగతి పాస్ అయిన బాలికలకు ఇంటర్మీడియట్ చదవడానికి హాస్టల్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని ,కళాశాలకు అనుబంధంగా బాలికల హాస్టల్ ఏర్పాటు చేయవలసిందిగా వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ మాట్లాడుతూ, వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఖచ్చితంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

## బోడా శ్రావణ్ మాతృమూర్తికి మంత్రి పొంగులేటి ఘన నివాళి



**ఖమ్మం ప్రతినిధి , జూలై 10 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ నాయకులు బోడా శ్రావణ్ మాతృమూర్తి గుండెపోటుతో హఠాన్మరణం చెందగా బుధవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం బోడా శ్రావణ్ ను ఓదార్చి.. అనంతరం మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని సూచించి.. తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివ రామకృష్ణ, నాయకులు మద్ది కిషోర్ రెడ్డి, యువ గోపి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సీఎం సహాయ చెక్కులు పంపిణీ

**చింతకాని జులై 10 ప్రజా జ్యోతి:** చింతకా ని మండల పరిధిలో రాఘవపురం గ్రామం దొబ్బల ఈశ్వరమ్మకు సీఎం సహాయనిధి చెక్కు అందజేయడం జరిగింది అని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు తెలిపారు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో ఎక్కువ ఖర్చు అవడంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క సిఫారసు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 60000 రూపాయలు చెక్కును అందించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెంట్యాల అప్పారావు సిపిఐ నాయకులు కొల్లి గోవిందరావు దొబ్బల నరసింహారావు మహేష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా చెక్కున అందుకున్న ఈశ్వరమ్మ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి కృతజ్ఞతలు తెలియజేసినారు



## ఘనంగా మధుబాబు జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి జులై10 ప్రజా జ్యోతి ఆర్. సి :** గంగారం అభివృద్ధి ప్రదాత ఆదర్శ యోధుడు, కుల మతం తో సంబంధం లేని అందరివాడు, ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు గ్రామానికి స్ఫూర్తి ప్రదాత, సేవా తత్పరుడు అయిన దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) జన్మదిన వేడుకలను బుధవారం గ్రామంలోని రింగ్ సెంటర్లో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి మధు బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగారం గ్రామానికి చెందిన మంచి వ్యక్తి చిన్న వయసులోనే సేవా భావం కలిగి ఉండటం గంగారం గ్రామస్తులు చేసుకున్న పుణ్యమని అన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉంటే సమాజంలో ఏ లోటు రాదని అందరి ఆదరాభిమానాలు పొంది, ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని, మా అండదండలు కచ్చితంగా ఉంటాయన్నారు. అదేవిధంగా గ్రామంలోని వాడవాడలా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. గంగారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్, పండ్లు, టిఫిన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాదె చెన్నారావు, ఆనంద్, కోలగట్ల చెన్నారావు, కావేట అప్పారావు, కరాటే రమేష్, జల్లిపల్లి వాసు, కోటమర్తి జవహర్లాల్, కోటపర్తి రమేష్, నడి రాంబాబు, భక్తులు నారాయణ కోటయ్య, కంచి శ్రీనివాసరావు, బెజవాడ శ్రీను బెజవాడ మనోజ్, కొండపల్లి మహేష్, త్రిమూర్తులు, చిన్ని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమానికి బియ్యం వితరణ

**కారేపల్లి జూలై 10 ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని గోవింద్ తండా గ్రామానికి చెందిన బానోత్ గుజిరి దశ దిశ కార్యక్రమానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల ప్రకారం సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం 50 కేజీల బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ గుజిరి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆపదలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి అండగా ఉంటారని వారు ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వాణిజ్య శాఖ ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, జిల్లా మైనారిటీ నాయకులు మజీద్ పాషా, మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి అనీఫ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ధరావత్ వినోద్, మండల ఎస్సీ



సెల్ నాయకులు మేదరి టోనీ, షాది ఖానా చైర్మన్ ఎస్కె షఫీ, ఎస్టీ సెల్ మండల నాయకులు గోపాల్ నాయక్, యువ నాయకులు తౌహీద్, పాలిక శ్రీకాంత్, హచ్చు, కోటి, సైదులు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.